తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి

బుధవారం
04 నవంబర్ 2026

పేజీలు : 8

Follow :

పండగ వేళ ఇష్టారాజ్యంగా రేట్లు

నాటు బాంబుల విక్రయాలు జోరు...?

- పట్టణంలో గుట్టుచప్పుడు కాకుండా నాటు బాంబుల తయారీ..?
- ప్రాణాలతో చెలగాటమాడుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- మౌనంలో యంత్రాంగం.. ప్రమాదం ముంచుకొస్తున్నా స్పందించని వైనం..?



కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 03 (జనంసాక్షి): దీపావళి పండగ సమీపిస్తున్న వేళ.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అక్రమ వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా, పట్టణంలో నాటు బాంబుల విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. మరోవైపు గుట్టుచప్పుడు కాకుండా నాటు బాంబుల తయారీ సైతం సాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకుండా లోగుట్టు మౌనం వహిస్తుండడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

నిబంధనలకు తూట్లు.. ఇష్టానుసారంగా రేట్లు

ఇక పండగ డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని వినియోగదారుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. ఎమ్మార్పీ ధరలతో

వార్తా లోపలి పేజీలో

దీపావళి వేడుకల్లో భద్రతకు ప్రాధాన్యం

- ○టపాసుల దుకాణాల కేటాయింపులో పారదర్శకత
- ○ ప్రమాదాల నివారణకు చర్యలు
- ○దీపావళి వేడుకలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

వార్తా లోపలి పేజీలో



నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయం

నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి..

నల్లగొండ ప్రతినిధి,నవంబర్ 3,(జనం సాక్షి):
నిరుద్యోగ యువతకు స్వచ్ఛంద సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పించడం మంచి పరిణామమని నల్లగొండ డీఎస్పీ కొలను శివరాం రెడ్డి అన్నారు. స్థానిక నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ సెంటర్ సెమినార్ హాల్‌లో ఎస్.కె.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నిరుద్యోగ యువత అధైర్యపడకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనలకు లోనుకాకుండా వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కష్టపడి పనిచేస్తూ తమ కలలను సాకారం చేసుకుని

వార్తా లోపలి పేజీలో



మూడు రోజుల్లో పట్టభద్రుల ఓటరు నమోదు పూర్తి చేయాలి

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వార్తా లోపలి పేజీలో

ఉద్యోగుల నిస్వార్థ సేవలే సమాజానికి ఆదర్శం:మంత్రి

విద్యుత్ శాఖ లైన్ ఇన్‌స్పెక్టర్ గడ్డికొప్పుల రాములు ఉద్యోగ విరమణ సభలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తిరుమలాయపాలెం నవంబర్ 3 (జనంసాక్షి) : ఉద్యోగుల నిస్వార్థ సేవలే సమాజానికి ఆదర్శమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం విద్యుత్ శాఖలో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా సుదీర్ఘకాలం సేవ లందించి ఉద్యోగ విరమణ పొందిన గడ్డికొప్పుల రాములు సన్మాన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాములు, ఆయన కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి అభినందించారు. మంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగంలో చేరిన ప్పుడే విరమణ తేదీ ఖరారవుతుందని, అయితే ఉద్యోగ కాలంలో ప్రజలకు, రైతులకు అందించిన సేవలే ఉద్యోగ విరమణ తర్వాత కూడా వారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు. రాములు అందించిన సేవలు, చేసిన మంచి పనుల కారణంగానే వర్షం పడుతున్నప్పటికీ వందలాది మంది రైతులు, ప్రజలు ఆత్మీయంగా తరలివచ్చారని పేర్కొన్నారు. ఉద్యోగి సేవా కాలం ముగిసిన తర్వాత కూడా ప్రజలు గుర్తుంచు కోవడమే అసలైన విజయమన్నారు.ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని స్వలాభం కోసం కాకుండా ప్రజా సంక్షేమం కోసం వినియోగించినప్పుడే జన్మ సార్థకమవుతుందని తెలిపారు. రాములు ఉద్యోగానికి మాత్రమే విరమణ ఇచ్చారని, సమాజ సేవకు కాదని, తన అనుభవంతో ప్రజలకు సేవలు కొనసాగిస్తూ ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, పాలేరు



ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల అశోక్, ఎర్రగడ్డ సర్పంచ్ నల్లమల్ల కీర్తి, తాసిల్దార్ లూథర్ విన్సన్, ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్, విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, డి ఈ. చింతమల్ల నాగేశ్వరావు, ఏడీఏ కోకియా నాయక్, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పండగ వేళ ఇష్టారాజ్యంగా రేట్లు

సంబంధం లేకుండా, ఇష్టారీతిన ధరలను పెంచి విక్రయిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న ఈ టపాసులపై అధికారుల నిఘా కరువవడంతో వ్యాపారులు మరింత రెచ్చిపోతున్నారు.

గుట్టుచూపుడు కాకుండా నాటు బాంబుల తయారీ

కేవలం సాధారణ టపాసుల విక్రయాలకే పరిమితం కాకుండా, పట్టణ శివారు ప్రాంతాల్లో ప్రమాదకరమైన నాటు బాంబుల తయారీ కూడా జోరుగా సాగుతున్నట్లు సమాచారం. ఎలాంటి రక్షణ కవచాలు, గతంలోనూ ఇలాంటి అక్రమ తయారీ కేంద్రాల్లో జరిగిన ప్రమాదాల వల్ల అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలున్నప్పటికీ, యంత్రాంగంలో మాత్రం చలనం రావడం లేదు. ఏ క్షణంలో ఏ ముప్పు ముంచుకొస్తుందోనని స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల మౌనం వెనుక మర్మమేంటి?

నాటు బాంబుల తయారీ యథేచ్ఛగా సాగుతున్నా.. సంబంధిత రెవెన్యూ, పోలీసు, ఫైర్ శాఖల అధికారులు స్పందించకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మామూళ్ల మత్తులో అధికారులు జోగుతున్నారనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఏదైనా భారీ ప్రమాదం జరిగి, ప్రాణ నష్టం జరిగితేనే కానీ అధికారులు కళ్ళు తెరవరా? అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రాణాపాయ పరిస్థితులకు దారితీసే ఈ అక్రమ బాంబుల వ్యాపారాన్ని, నాటు బాంబుల తయారీని వెంటనే అరికట్టాలని స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపే దుకాణాలపై, అక్రమ తయారీ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



పాల్వంచ ఎస్ఐ నాగరాజు వివరణ..

ఎవరైనా నాటు బాంబులు తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని నిబంధనలకు విరుద్ధంగా చేపడితే కేసులు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేసే అవకాశం ఉందని అన్నారు. నాటు బాంబుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని నాటుబాంబులు వాడడం మానుకోవాలని ప్రజలు కూడా నాటుబాంబుల కొనుగోలు మొగ్గుచూపుకూడదని అన్నారు.ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ప్రకృతి సిద్ధమైన వాటిని వాడి పండుగ జరుపుకోవాలని అన్నారు.

మోడల్ స్కూల్ ఒకేషనల్ ఉపాధ్యాయుల వేతనాల కోసం నిరసన

పెనుబల్లి, నవంబర్ 3(జనంసాక్షి)



పెనుబల్లి మండలం టేకులపల్లి ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఒకేషనల్ ఉపాధ్యాయులు తమ వేతనాలు చెల్లించాలని కోరుతూ మెరుపు సమ్మె చేపట్టారు. గత ఆరు నెలలుగా జీతాలు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతినెలా సకాలంలో వేతనాలు చెల్లించాలని, అలాగే సమాన పనికి సమాన వేతనం అందించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ఒకేషనల్ ఉపాధ్యాయులు సుష్మ, విజయ్, శ్రీదేవి, శిరీషలతో పాటు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



కిడ్నీ బాధితురాలికి వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత

భద్రాచలం నవంబరు 03 (జనంసాక్షి)

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న భద్రాచలానికి చెందిన అర్జునపూడి నవతకు వైద్య ఖర్చుల కోసం వసుధ ఫౌండేషన్ రూ.10 వేల ఆర్థిక సాయం అందించింది. ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకట రామరాజు తరఫున ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస్ రాజు బాధితురాలికి ఈ సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యువ నాయకుడు కుంజా సంతోష్ మాట్లాడుతూ.. పేదలకు విద్య, వైద్య రంగాల్లో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అర్జునపూడి సక్కుబాయి, హరిబాబు, రాజేష్, సాయి కౌశిక్, సవలం వంశీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

రూ.లక్ష నష్టం.. రైతు కుటుంబానికి జీవనాధారం దూరం

అన్నపురెడ్డిపల్లి నవంబర్ 3 (జనంసాక్షి)

మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ షాక్‌కు గురై పాడి గేదె మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు మేడుదుల గోపాలరావు వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తూ పాడి గేదెలపై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో గేదె మేత కోసం తీసుకెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో పాలు ఇచ్చే పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు తెలిపారు.మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని, దాని ద్వారా వచ్చే పాల ఆదాయమే తమ కుటుంబానికి జీవనాధారంగా ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కసారిగా గేదె మృతి చెందడంతో కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిందని వాపోయారు. వ్యవసాయ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న తమ కుటుంబానికి ఈ నష్టం తీరని భారంగా మారిందన్నారు.



ప్రభుత్వం ఆదుకోవాలి

పాడి గేదె మృతితో జీవనోపాధి కోల్పోయిన తమ కుటుంబాన్ని ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని రైతు గోపాలరావు కోరారు. సంబంధిత అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేయడంతో పాటు, ప్రభుత్వ పరంగా తగిన పరిహారం అందించి మరో పాడి గేదె కొనుగోలుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

టైలర్ కోట రవికి ఫ్రెండ్స్ ఫౌండేషన్ (ఎఫ్2) సభ్యుల ఘన నివాళి



ఖమ్మం, నవంబర్ 3, (జనంసాక్షి) :

అనారోగ్యం తో అక్టోబర్ 23న మృతి చెందిన టైలర్ కోట రవికి ఫ్రెండ్స్ ఫౌండేషన్ (ఎఫ్2) సభ్యులు ఘన నివాళులర్పించారు. నవంబర్ 3న రవి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఫ్రెండ్స్ ఫౌండేషన్ (ఎఫ్2) తరఫున కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కె.వి. నరసింహా రావు, బి. శంకరాచారి, ఎం.డి. కరీముల్లా, వి. పాపారావు, బి. రామారావు, ఎస్.కె. పెంటు సాహెబ్, కె. రాము, వి. వెంకటేశ్వర్లు, సమ్మయ్య, ఎం. వీరన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి వేడుకల్లో భద్రతకు ప్రాధాన్యం

టపాసుల దుకాణాల కేటాయింపులో పారదర్శకత.. ప్రమాదాల నివారణకు చర్యలు

దీపావళి వేడుకలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ఖమ్మం కార్పొరేషన్, నవంబర్- 03 (జనంసాక్షి)

దీపావళి వేడుకల్లో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి దీపావళి పండుగ వేడుకలు, టపాసుల విక్రయ దుకాణాల ఏర్పాటు, భద్రతా ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన దీపావళి పండుగ ఉన్న నేపథ్యంలో టపాసుల విక్రయాలు, వినియోగం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సాధారణంగా దీపావళి తర్వాత వారం రోజుల వరకు కూడా టపాసులు కాల్చే అవకాశం ఉన్నందున ఆ మేరకు అగ్నిమాపక, వైద్య సేవలను సిద్ధంగా ఉంచాలని సూచించారు.టపాసుల దుకాణాల కేటాయింపులో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా లాటరీ పద్ధతిలో కేటాయింపులు చేపట్టాలని అన్నారు. టపాసుల దుకాణాలను బహిరంగ ప్రదేశాల్లోనే ఏర్పాటు చేయాలని, తాత్కాలిక నిర్మాణాల ఏర్పాటులో మండే స్వభావం కలిగిన పదార్థాలను వినియోగించరాదని స్పష్టం చేశారు. ప్రతి దుకాణం మధ్య కనీసం 3 మీటర్ల దూరం ఉండేలా చర్యలు తీసుకోవాలని, దుకాణాల మధ్య తగినంత ఖాళీ స్థలం ఉండేలా చూడాలని, షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా ప్రతి దుకాణంలోని విద్యుత్ వైరింగ్‌ను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసి ధృవీకరించాలని ఆదేశించారు. అగ్నిమాపక యంత్రాలు, ఇతర అగ్నిమాపక పరికరాలను సిద్ధంగా ఉంచడంతో పాటు అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందించేందుకు టపాసుల విక్రయ కేంద్రాల వద్ద 108 వాహనాన్ని అందుబాటులో ఉంచాలని, ప్రథమ, ద్వితీయ స్థాయి కాలిన గాయాలకు అవసరమైన మందులు, వైద్య చికిత్సలను సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. టపాసుల విక్రయ కేంద్రాల వద్ద త్రాగునీటి సదుపాయం, పరిసరాల పరిశుభ్రతకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.డివిజన్ స్థాయిలో సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారుల ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి, దీపావళి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.వ్యాపార లాభాల కంటే ప్రజల భద్రతే ముఖ్యమని, ఆదాయం కోసం భద్రతా ప్రమాణాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఖమ్మం నగరంలో రెండు ప్రాంతాల్లో టపాసుల విక్రయ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, నగరంలో మరో అనువైన బహిరంగ ప్రదేశం ఉంటే అధికారులు గుర్తించి తెలియజేయాలని, అక్కడ కూడా దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు పర్యావరణానికి హాని కలిగించని గ్రీన్ క్రాకర్స్ మాత్రమే వినియోగించాలని, కాలుష్యాన్ని పెంచే టపాసులకు దూరంగా ఉండాలని సూచించారు. దీపావళి వేడుకల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పర్యావరణ పరిరక్షణపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.పోలీస్ శాఖ ఏసీపీ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో టపాసుల దుకాణాల ఏర్పాటుకు 224 దరఖాస్తులు అందాయని, అందుబాటులో ఉన్న దుకాణాలను లాటరీ పద్ధతిలో కేటాయించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, డీపీఓ వినోద్ కుమార్, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అధికారులు, టపాసుల దుకాణాల యజమానులు, విక్రయదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పట్టభద్రులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

చౌటుప్పల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి తోకల సాయికుమార్



చౌటుప్పల్, నవంబర్ 03 (జనంసాక్షి):
నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియను అర్హులైన పట్ట భద్రులందరూ సద్వి నియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి తోకల సాయికుమార్ పిలుపు నిచ్చారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధితో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో నివసిస్తున్న గ్రాడ్యుయేట్లు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఓటు నమోదు ప్రక్రియ ముమ్మరంగా సాగుతోందని తెలిపారు. 2023 నవంబర్ 1 నాటికే కనీసం మూడేళ్ల ముందే (అనగా 2020 నవంబర్ లేదా అంతకంటే ముందు) డిగ్రీ పూర్తి చేసిన పట్ట భద్రులందరూ ఈ ఓటు హక్కుకు అర్హులని ఆయన స్పష్టం చేశారు. గతంలో ప్రకటించిన గడువును ప్రభుత్వం మరింత పొడిగించినందున, లభించిన ఈ అదనపు అవకాశాన్ని గ్రాడ్యుయేట్లు ఎట్టిపరిస్థితు ల్లోనూ వదులుకోవద్దని సూచించారు.

నమోదు చేసుకునే విధానం:
అర్హత కలిగిన వారు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన వివరించారు. ఆన్‌లైన్ వీలుకాని వారు నిర్ణీత 'ఫామ్-18' ను పూర్తి చేసి, దానికి అవసరమైన విద్యా అర్హత ధ్రువపత్రాలను జతపరిచి, సంబంధిత ప్రభుత్వ కార్యాలయంలో నేరుగా సమర్పించవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో బీజేపీ శ్రేణులు ప్రత్యేక చొరవ చూపాలని పిలుపు నిచ్చారు. ప్రతీ గ్రాడ్యు యేట్‌కు ఓటు హక్కుపై అవగాహన కల్పిం చి, వారిని ఓటర్లుగా నమోదు చేయించే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని తోకల సాయికుమార్ విజ్ఞప్తి చేశారు.



మోటకొండూరులో రైతు సంఘం జాతీయ

మహాసభల కరపత్ర ఆవిష్కరణ

మోటకొండూరు, నవంబరు 3(జనంసాక్షి):
మోటకొండూరు బస్టాండ్ ఆవరణలో మంగళవారం సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు సంఘం జాతీయ మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈనెల 15న నల్లగొండలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, మండల కార్యదర్శి కొల్లూరు ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 15న లక్ష మంది రైతులతో నల్లగొండలో భారీ ప్రదర్శన ఉంటుందని, రైతులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీడు భూములకు సాగునీరు, పోడు భూములకు పట్టాలు, కౌలు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, రుణమాఫీ పూర్తి చేయాలని, ఎరువుల ధరలు తగ్గించి సబ్సిడీలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు బందెల పోచయ్య, సిహెచ్ రోమన్, వడ్డేబోయిన మహేందర్, చెరుకు అనిల్, చీరాల ఉపేందర్, రైతులు బావండ్లపల్లి వెంకటేష్, పాపయ్య, వంగపల్లి మచ్చ గిరి, అయిలరెడ్డి శ్రీనివాస్, రాములు, యాదయ్య, నరసింహ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు వేయించాలి



భూదాన్ పోచంపల్లి, నవంబర్ 3(జనంసాక్షి):
పట్టణ కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దూడల నట్టల నివారణ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా దూడలకు నట్టల నివారణ మందు తాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాడి పశువుల సంరక్షణ రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని, దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు వేయించడం ద్వారా వాటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పశువైద్య సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్, నాయకులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ముత్తిరెడ్డిగూడెం ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షులు గంధమల్ల పాండు,ఉపాధ్యక్షులు మర్రిపల్లి సాయికిరణ్ లు ఎన్నిక



మోటకొండూరు,నవంబరు 3 (జనంసాక్షి):
ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు పైల్ల వెంకట్ రెడ్డి, గుర్రాల రవి ఆధ్వర్యంలో మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో మంగళవారం రోజున ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గంధమల్ల పాండు,ఉపాధ్యక్షులు మర్రిపల్లి సాయికిరణ్,ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి జహంగీర్,కార్యదర్శి మేడి స్వామి, కోశాధికారి కంచర్ల శ్రీశైలం,సహాయ కార్యదర్శి నాగిళ్ల రామకృష్ణ,కార్యవర్గ సభ్యులు పంజాల కోటి, గంధమల్ల శ్రీనివాస్, గజ్జోలి స్వామి, పంజాల సాయి, మల్లెల ఆంజనేయులు, సంచారం మల్లారెడ్డి, పల్సం రామచందర్ లు ఎన్నికయ్యారుఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గంధమల్ల పాండు మాట్లాడుతూ.. ఆటో యూనియన్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ ఫలాలు కార్మికులకు అందేలా చూస్తామని ఆయన మీడియా మిత్రుల ద్వారా యూనియన్ సభ్యులకు తెలియజేశారు.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా భాను ప్రకాష్



కొండమల్లేపల్లి, నవంబర్ 3 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా ఏడవ మహాసభలు కట్టంగూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభల్లో జిల్లా కార్యదర్శిగా కొండమల్లేపల్లి మండలం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల బయోసైన్స్ ఉపాధ్యాయుడు ఎస్. భాను ప్రకాష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు ఉపాధ్యాయుల ఐక్యత, సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన భాను ప్రకాష్‌కు పలువురు ఉపాధ్యాయులు, సంఘ నాయకులు అభినందనలు తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా పూర్వ అధ్యక్షులు బక్క శ్రీనివాస చారి, మండల అధ్యక్షులు నరేందర్, ప్రధాన కార్యదర్శి జి. చిన్న ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిజిఆర్ ఆర్థిక సహాయం



గుర్రంపోడు: నవంబర్ 03 (జనంసాక్షి)
మండల పరిధిలోని కొప్పోలు గ్రామానికి చెందిన కోటేష్ అనే వ్యక్తి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి నిరుపేద కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పిజిఆర్ అనుచరులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పిజిఆర్ తక్షణమే స్పందించారు. మానవతా దృక్పథంతో బాధితుడు కోటేష్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడంలో తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తమకు అండగా నిలిచినందుకు బాధితుడి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పీజీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి



సూర్యాపేట(జనంసాక్షి):
సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో ఎల్లావుల రాములు అధ్యక్షతన జరిగిన సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి పాల్గొని మాట్లాడారు.సూర్యాపేట జిల్లా ను కరువు జిల్లాగా వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ నవంబర్ 10న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ఏర్పడ్డ వర్షాభావ పరిస్థితుల వల్ల రైతాంగం, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పంటలు చేతికొచ్చే సమయానికే తుఫాను కారణంగా పంట చేతికి రాకుండా రైతులకు నష్టం కలిగించేలా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కరువు జిల్లాలకు నిధులను వెంటనే అందించాలని కోరారు.నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి వరికి 30 వేల రూపాయలు, వాణిజ్య పంటలకు 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అన్నారు.రాబోయే రోజుల్లో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పని దినాలుగా పెంచి, రోజుకు కూలీ 600 రూపాయలు చొప్పున పెంచి పనులు కల్పించాలని పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 90 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బియ్యం ధరలను అదుపులో ఉంచాలని, కరువు సమయం లో అధిక ధరలను నియంత్రించా లని అన్నారు.రైతులకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని, రైతుల రుణాలను మాఫీ చేయాలని, రైతులను అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, ధూళిపాల ధనంజయ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్ రావు, మండవ వెంకటేశ్వర్లు, ఎల్లంల యాదగిరి, కంబాల శ్రీనివాస్, ఎస్ కె లత్తు, బద్దం కృష్ణారెడ్డి, హనుమంతరావు, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, ఎస కె.సాయిబెల్లి తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధికి సర్పంచ్ కృషి అభినందనీయం

- సర్పంచ్ చొరవతో శరవేగంగా కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధి
- కొండమల్లేపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా
- సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

కొండమల్లేపల్లి, నవంబర్ 3 (జనంసాక్షి):

కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధిలో దూసుకెళ్తోంది. గ్రామపంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా గ్రామ సర్పంచ్ పసునూరి యుగేంధర్ రెడ్డి నేతృత్వంలో పాలకవర్గ సభ్యుల సహకారంతో గ్రామం అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తోంది. నిరంతర అభివృద్ధిలో కొండమల్లేపల్లి గ్రామ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. సర్పంచ్ పసునూరి యుగేంధర్ రెడ్డి ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ పరిష్కరిస్తున్న తీరుపై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. పదవి వచ్చాక ఏసీ రూంలో కూర్చోకుండా వీధి వీధిన తిరుగుతూ సమస్యలు తెలుసుకోవడం సర్పంచ్ ప్రత్యేకత. కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధిలో రాజీ లేకుండా గ్రామంలో ఎక్కడ సమస్యలు తలెత్తినా స్వయంగా తానే ముందుకు వెళుతూ సమస్యల పరిష్కారం పూర్తయ్యే వరకు వదలకుండా నిరంతరం ప్రజల సమస్యలే పరిష్కారం అయ్యే విధంగా గ్రామ అభివృద్ధికి నాంది పలుకుతున్నారు. గతంలో ఏ పథకం రావాలన్నా ఆఫీసుల చుట్టూ తిరిగేవాళ్ళం అని ఇప్పుడు సర్పంచే స్వయంగా మా ఇండ్లకు వచ్చి ప్రభుత్వ పథకాల గురించి చెప్పి దరఖాస్తు చేయిస్తున్నారని ఇలాంటి సర్పంచ్ ఉండటం మా అదృష్టం అని గ్రామ ప్రజలు యువత సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తోంది. స్థానిక సర్పంచ్ పసునూరి యుగేంధర్ రెడ్డి చొరవ, పట్టుదలతో గ్రామంలోని ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అండగా ఉంటూ రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ వంటి పథకాలకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్పంచ్ స్వయంగా దగ్గరుండి దరఖాస్తులు చేఇంచారనీ ఆసరా పెన్షన్లు వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆసరా పెన్షన్లు మంజూరు చేయడంలో గ్రామపంచాయతీ కీలక పాత్ర పోషించింది. ఒక్క అర్హుడు కూడా మిగలకుండా చూస్తున్నారని మహిళల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించి గ్రామంలోని ప్రతి మహిళకు లబ్ధి చేకూరేలా కృషి చేస్తున్నారని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో పారదర్శకత పాటిస్తూ నిజమైన అర్హులకే ఇండ్లు వచ్చేలా సర్పంచ్ చర్యలు తీసుకుంటున్నారని.ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చడమే కాకుండా గ్రామ అభివృద్ధిలోనూ కొండమల్లేపల్లి పంచాయతీ ముందుందని ఈ చిత్తశుద్ధితో పనిచేసే సర్పంచ్ పనితీరును జిల్లా అధికారులు సైతం అభినందిస్తున్నారు.

సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు:

కొండమల్లేపల్లి అంబేద్కర్ చౌరస్తాలో రింగ్ సర్కిల్లో అధునాతన టెక్నాలజీతో వాహనదారులకు గ్రామ ప్రజలకు ఎంతో కనువిందు చేసే విధంగా పార్కును, వాటర్ ఫాల్స్ ను ఏర్పాటు చేయించారు. మినీ రాజధానిగా, వ్యాపార కేంద్రంగా, విద్యా హబ్ గా, ఇండస్ట్రియల్ గా పేరొందిన కొండమల్లేపల్లి పట్టణాన్ని నిరంతర విద్యుత్ కాంతులతో సీసీ కెమెరాల నిఘా నీడలో ఉంచారు. కొండమల్లేపల్లి గ్రామంలో అన్ని వార్డులలో నూతనంగా సిసి రోడ్ల ఏర్పాటు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, ఎల్ఈడి బల్బుల ఏర్పాటు, పారిశుద్ధ్య సౌకర్యాల కల్పన, ఇంటింటికి మరుగుదొడ్లు, మురుగునీరు నిర్వహణ, ఇంటింటికి రక్షిత సాగునీరు సరఫరా, మొక్కలు చెట్ల పెంపకం, ప్రధాన రహదారుల వెంట పరిశుభ్రత, పారిశుధ్యంలో ముందంజ గ్రామంలో ప్రతిరోజూ ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారు. పారిశుధ్య కార్మికులతో ఉదయాన్నే గ్రామాన్ని శుభ్రం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ ను సమర్థవంతంగా నిర్వహిస్తూ సీజనల్ వ్యాధులు రాకుండా దోమల మందు పిచికారీ చేస్తున్నారు. మౌలిక వసతుల కల్పన గ్రామంలోని ప్రధాన వీధుల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు నిర్మించారు. రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని వీధుల్లో ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేశారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు, పెన్షన్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పంచాయతీ చొరవ చూపుతోంది. గ్రామ సచివాలయం ద్వారా ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి గ్రామ సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన విధంగా గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి చెందినట్లని అన్న విషయాన్ని మనం గుర్తించాలని వారు తెలిపారు. కొండమల్లేపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ నిరంతరం గ్రామ అభివృద్ధికి పాటుపడతానని పాలకవర్గం గ్రామ ప్రజల సహకారంతో కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసుల సూచనలు సలహాలు పాటిస్తూ ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. ఇంటి పన్నులు, వ్యాపార దుకాణాల పన్నులతో పాటు ఇతర ఆదాయ వనరులను సమకూర్చుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామపంచాయతీ ఆర్థిక వనరులను పెంపొందించుకున్నట్లయితే సీసీ రోడ్లు, పారిశుద్ధ్య పనులు, నీటి సమస్య లేకుండా చేయవచ్చునని అయన తెలిపారు. ఎక్కడైనా నీటి సమస్య ఉంటే మోటార్లను మంజూరు చేసి నీటి సమస్య రాకుండా చూస్తామని తెలిపారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీస్సులతో మరిన్ని నిధులు మంజూరు చేయించుకొని కొండమల్లేపల్లి గ్రామాన్ని జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా అని అన్నారు. కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధికి మరిన్ని ప్రణాళికలు రూపొందించామని పాలకవర్గంతో పూర్తిగా చర్చించి అన్ని వార్డులలో కూడా అతి త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. ఇంటి యజమానులు, పట్టణ, వివిధ వర్గాల వ్యాపారస్తులు సకాలంలో టాక్స్ లు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలన్నారు. గ్రామంలో ఉన్న లోవోల్టేజీ, విద్యుత్ సమస్యలను కూడా అతి త్వరలో పరిష్కరిస్తామన్నారు. ప్రజలందరూ గ్రామ అభివృద్ధికి పూర్తిగా సహకరించాలని గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించాలని పేర్కొన్నారు.







పశు సంతతిని కాపాడుకోవాలి

జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి):

మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో మంగళవారం 6 నుంచి 16 నెలల లోపు పశువుల దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దూడలు ఆరోగ్యంగా ఉండడంతో పాటు వాటి ఎదుగుదలకు రైతులు తప్పనిసరిగా నట్టల నివారణ మందు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంకిరెడ్డి వీరాంజనేయులు, మండల పశువైద్యాధికారి డాక్టర్ అంతటి అనిల్ కుమార్, ఎల్ఎస్ఏ ఎస్ కె .అబ్దుల్లతీఫ్, గోపాలమిత్రులు ఆల్టాస్ లింగయ్య, యాకయ్య, రైతులు పాల్గొన్నారు.





జలసిరి పనుల పరిశీలన

జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి):

నీటి సంరక్షణ కోసం వీబీజీ రామ్ జీ లో పనుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని కుంచమర్తి, కాసర్లపహాడ్ , పర్సాయపల్లి తదితర గ్రామాలలో జరుగుతున్న జలసిరి పనులను మంగళవారం వీబీజీ రామ్ జీ అధికారులు పరిశీలించారు. నీటి వృధాను అరికట్టడం కోసం రైతులు జలసిరిలో నిర్మించుకునే పనులపై ఆయా గ్రామాల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఇరుగు నాగయ్య, టీఏలు యాదమ్మ, నాగమణి, దీపిక, ఫీల్డ్ అసిస్టెంట్ లు ఏడుకొండలు, శివ, చంద్ర పాల్గొన్నారు.

అర్హులకు మాత్రమే మోడల్ కాలనీలో ఇండ్లు మంజూరు చేయాలి

మున్సిపల్ చైర్మన్ : దొంతగాని శ్రీనివాస్ గౌడ్

హుజూర్ నగర్, నవంబర్ 3 (జనంసాక్షి):

పట్టణంలోని రామస్వామి గుట్ట దగ్గర అర్హులకు మాత్రమే మోడల్ కాలనీలో ఇండ్లు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కోరారు. మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన కౌన్సిలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రకటించిన 1434 మంది అర్హుల జాబితాతో పాటు, అనర్హుల జాబితాను కూడా విడుదల చేయడంపై చర్చించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హులకు మాత్రమే ఇండ్లు మోడల్ కాలనీలో అందించాలని, అర్హత కలిగిన వారికి మరో అవకాశం కల్పించాలని ఆర్డిఓ ను కోరారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. నిలువ నీడలేని పేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.





కాసర్లపహాడ్‌లో జల మహోత్సవం

జాజిరెడ్డిగూడెం (జనంసాక్షి):

'హర్ ఘర్ జల్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాసర్లపహాడ్ గ్రామంలో మిషన్ భగీరథ ఇంట్రా డివిజన్ ఆధ్వర్యంలో జల మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి వృధాను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మిషన్ భగీరథ నీటికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచాల లలితారామ్మూర్తి, ఉపసర్పంచ్ బుషిపాక శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శి నెహ్రూనాయక్, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- పెద్దవూరలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రత్యేక సహాయ కేంద్రం ప్రారంభం
- డిగ్రీ పూర్తయిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందేలా అవగాహన
- తెలంగాణ రక్షణ సేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డుపల్లి చంద్రశేఖర్ పిలుపు



పెద్దవూర నవంబర్ 3 (జనంసాక్షి)

నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలంగాణ రక్షణ సేన పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డుపల్లి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం పెద్దవూర మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సహాయ కేంద్రాన్ని (హెల్ప్ డెస్క్) ఆయన ప్రారంభించారు.

విద్యావంతుల భాగస్వామ్యం కీలకం

ఈ సందర్భంగా బొడ్డుపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుల భాగస్వామ్యం అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువత సమస్యలు, విద్యారంగ అభివృద్ధి, ఉద్యోగుల సమస్యలు మరియు పట్టభద్రుల ఆకాంక్షలు శాసనమండలిలో బలంగా వినిపించాలంటే ప్రతి పట్టభద్రుడి ఓటు అవసరమని ఆయన వ్యాఖ్యానించారు.

ఇంటింటికీ అవగాహన కల్పించాలి

పట్టభద్రులు ఓటు నమోదు పట్ల నిర్లక్ష్యం వీడాలని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు గ్రామాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి నమోదు చేసుకునేలా చూడాలని సూచించారు.

ఉచితంగా సహాయ సేవలు

నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దవూర, తిరుమలగిరి సాగర్, అనుముల, నిడమనూరు, గుర్రంపోడు, త్రిపురారం మండలాలతో పాటు అన్ని గ్రామాల పట్టభద్రులకు ఓటు నమోదు ప్రక్రియలో తగిన సహకారం మరియు సాంకేతిక సాయం అందించేందుకే పెద్దవూరలో ఈ ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

లక్ష్మణ్ గౌడ్ ఆత్మహత్య కాదు.. ప్రభుత్వ హత్యే

కూనూరు సంజయ్ దాస్ గౌడ్

చిట్యాల, నవంబర్ 03(జనంసాక్షి):

చిట్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్ మృతి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి రూ. 25 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అప్పులు మాఫీ చేయడంతో పాటు తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు లింగస్వామి పాల్గొన్నారు.



నీటి సంరక్షణపై అవగాహన : మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి

హాలియా, నవంబర్ 3 జనంసాక్షి:

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు హాలియా మున్సిపల్ కమిషనర్ శ్రీ కే. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎల్‌నినో పరిస్థితుల్లో వర్షపాతం తగ్గే ప్రమాదం ఉండటంతో వర్షపు నీటిని భూమిలోకి చేర్చడం, భూగర్భ జలాలను పునరుజ్జీవింపజేయడం తప్పనిసరని నిపుణులు కూడా సూచిస్తున్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి

ఈ సందర్భంగా మాట్లాడుతున్న కమిషనర్ శ్రీ కే. రవీందర్ రెడ్డి, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంటి ఆవరణలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు (రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ రీచార్జ్ పిట్స్) నిర్మించుకోవాలని సూచించారు. పైకప్పుపై పడే వర్షపు నీటిని వృథా చేయకుండా భూగర్భంలోకి మళ్లించడం ద్వారా నీటి మట్టాన్ని మెరుగుపరచవచ్చని వివరించారు.



అదేవిధంగా నీటి పైపులైన్లు, ఇంటి నల్లాల వద్ద ఏర్పడే లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆయన సూచించారు. చిన్న లీకేజీల వల్ల కూడా గణనీయమైన తాగునీరు వృథా అవుతుందని, దీన్ని అరికట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.

ప్రజల సహకారం అవసరం

నీటి సంరక్షణలో భాగంగా వర్షపు నీటి సంరక్షణ, నీటి వృథా నివారణ, వాడిన నీటిని సాధ్యమైనంతవరకు పునర్వినియోగం చేసుకోవడం, స్థిరమైన నీటి నిర్వహణ పద్ధతులను పాటించాలని కమిషనర్ ప్రజలను కోరారు. భవిష్యత్ తరాలకు నీటి వనరులను అందుబాటులో ఉంచాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నీటిని పొదుపు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో 2వ వార్డ్ కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రయత్నాలతో పాటు ప్రజల సమిష్టి భాగస్వామ్యమే నీటి సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో కీలకమని వారు పేర్కొన్నారు.

నర్సింహులగూడెం శివారు భూముల

రీ-సర్వేపై అవగాహన సభ

- రైతులందరూ హద్దులు చూపించి రీ-సర్వేను విజయవంతం చేయాలి

అభంగపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహణ



మాడుగులపల్లి నవంబర్ 3 (జనంసాక్షి):

అభంగపురం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నర్సింహులగూడెం శివారు భూములకు సంబంధించిన రీ-సర్వేపై రైతులకు అవగాహన గ్రామసభ మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ (శ డీఐ) శ్రీనివాస్ రెడ్డి, మాడుగులపల్లి తహసీల్దార్, గ్రామ సర్పంచ్ జానయ్య, డిప్యూటీ తహసీల్దార్ (డీటీ) సైదులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, జీపీవో రవి, ప్రశాంత్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రీ-సర్వే ప్రక్రియ నిర్వహించే సమయంలో రైతులందరూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, తమ తమ భూముల యొక్క సరియైన సరిహద్దులను (హద్దులు) చూపించుకోవాలని కోరారు రీ-సర్వే పూర్తి కావడం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు రైతులందరూ రెవెన్యూ అధికారులకు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ అవగాహన సభలో గ్రామ రైతులు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈనెల 15న నల్లగొండలో

భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు యం.డి. జహంగీర్ పిలుపు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 3(జనం సాక్షి):

ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు యం.డి. జహంగీర్ పిలుపునిచ్చారు. మంగళవారం పోచంపల్లి మండలం జగత్‌పల్లి గ్రామంలో మహాసభల ప్రచారంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. విత్తనాలు, ఎరువుల సబ్సిడీలు తగ్గించడం, పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పోరాడి వాటిని రద్దు చేయించుకున్నారని గుర్తుచేశారు. విద్యుత్ ప్రైవేటీకరణను విరమించుకోవాలని, పంటలకు మద్దతు ధర కల్పించాలని, సబ్సిడీలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించేందుకు నల్లగొండలో జాతీయ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. ఈనెల 15న నిర్వహించే భారీ బహిరంగ సభకు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రైతు సంఘం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శి గూడూరు బుచ్చిరెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు తదితరులు పాల్గొన్నారు.





మండల స్థాయిలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల క్రీడా పోటీల ఘన నిర్వహణ

మోటకొండూరు, నవంబరు 3(జనం సాక్షి):

మోటకొండూరు మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల (దివ్యాంగ) విద్యార్థుల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి కేతిరెడ్డి రఘురామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొనడం అభినందించదగ్గ విషయమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీడంతో పాటు వారిలో అత్మవిశ్వాసం, పట్టుదల, ఐకమత్యం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రతి విద్యార్థిలోనూ ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, వారికి తగిన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లోనూ రాణించగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గఫర్, ఉపాధ్యాయులు నామల్లేశం, రాజ్ కుమార్, మల, సత్తిరెడ్డి, నర్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు మున్సిపల్ కేంద్రంలో ఎల్ నినో ప్రభావాలపై ప్రజలకు అవగాహన సదస్సు

●నీటిని ఆదా చేద్దాం.. భవిష్యత్తును కాపాడుదాం..

మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు

●ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు తప్పనిసరి..

కమిషనర్ ఎల్. మల్లేశం

చండూరు, నవంబర్ 3 (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్ నినో ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం (03.11.2026) ఉదయం 11:00 గంటలకు చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో మున్సిపల్ చైర్మన్, కమిషనర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ..ప్రపంచ వ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం వల్ల భూగర్భ జల మట్టాలు అడుగంటుతున్నాయి. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలి. ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చూడాలి. భవనాలపై రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని భూగర్భ జలాలను పెంపొందించాలి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున అవసరం లేని లైట్లు, ఫ్యాన్లు, ఏసీలను ఆపివేసి విద్యుత్ ను ఆదా చేయాలి. నీటి పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. తదుపరి మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ.. ఎల్ నినో అంటే ఏమిటి, దాని ప్రభావం వల్ల వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో వచ్చే మార్పుల గురించి ప్రజలకు వివరించారు. రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందన్నారు. ఇళ్లలో నల్లాలు, పైప్ లైన్ల వద్ద లీకేజీలు లేకుండా చూసుకోవాలి. వాహనాలు కడగడానికి, ఇంటి ముందు కడగడానికి తాగునీటిని వాడరాదు. వాడిన నీటిని మొక్కలకు, తోటల పెంపకానికి తిరిగి వినియోగించుకోవాలి. నీటిని ఆదా చేద్దాం ? భవిష్యత్తును కాపాడుదాం నినాదంతో పట్టణ ప్రజలందరూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్. మల్లేశం, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



రైతు జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- ❑ ఈనెల 15న నల్లగొండలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలి
- ❑ ఉపాధి కూలీలకు 200 రోజుల పని.. రోజుకు రూ.800 కూలి ఇవ్వాలి
- ❑ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్



పి.ఏ.పల్లి,నవంబర్ 3 (జనంసాక్షి):

ఈనెల 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లోని పి.ఏ.పల్లి మండలం పెద్దగట్టు గ్రామపంచాయతీ పరిధిలోని యల్లాపురం లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి మహాసభల ప్రచార కరపత్రాలను పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడారు.ఈనెల 15న నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కార్మికులు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రభావంతో పాటు కరువు పరిస్థితుల నేపథ్యంలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కిలో బియ్యం ధర రూ.100కు చేరిన పరిస్థితుల్లో ప్రభుత్వాలు వెంటనే ధరలను నియంత్రించాలని,ప్రతి కుటుంబానికి నెలకు 50 కిలోల బియ్యం అందించాలని కోరారు.రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీపై 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఉపాధి హామీ పథకంలో ప్రస్తుతం ఉన్న 125 రోజుల పని దినాలను 200 రోజులకు పెంచడంతోపాటు రోజువారీ కూలిని రూ.800కు పెంచాలని కోరారు.రైతులు,వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ మహాసభల్లో విస్తృతంగా చర్చించి,రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రైతాంగ, వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభలకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలిచి, ఈనెల 15న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆనంద్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య,ఉపాధి హామీ మేట్లు వీరబోయిన లింగయ్య, ఆంజనేయులు,శంకర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



కిసాన్ సభ విజయవంతం చేయాలి

ఐతరాజు నర్సింహా

చిట్యాల, నవంబర్ 03(జనంసాక్షి):

నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుండి 18 వ తేదీ వరకు జరిగే అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేయస్) మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు నర్సింహా రైతు కూలీలకు విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో మంగళవారం నాడు ఉపాధి హామీ కూలీలు, రైతులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహాసభల సందర్భంగా 15 వ తేదీన జరిగే బహిరంగ సభలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు బెలిజ మల్లయ్య, పాకాల పెద్దులు, ఉయ్యాల మారయ్య,సంధ్య, యాదమ్మ, లక్ష్మీ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు పొలం వద్ద ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

సర్పంచ్ కాటం వెంకటేశం

చిట్యాల, నవంబర్ 03 (జనంసాక్షి):

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఫారం పాండు పథకం కింద 1010 ఇంకుడు గుంతను సర్పంచ్ కాటం వెంకటేశం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఎన్ఓ ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రతి రైతు బావి వద్ద ఇంకుడు గుంత నిర్మించుకోవాలని సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకొని కూరగాయల సాగుతో పాటు చేపల పెంపకానికి ఉపయోగించుకోవచ్చని తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యత్వం ఉన్న రైతులకు బర్రెల షెడ్డు, రెండు గేదెలు అందించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు యాదయ్య, చేకూరి గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ చేకూరి మల్లేష్, రైతు కూలీలు పాల్గొన్నారు.



వర్షపు నీటిని ఒడిసిపట్టి సాగుకు వినియోగించుకోవాలి:సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్

చిట్యాల, నవంబర్ 03 (జనంసాక్షి):

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో ఫామ్ పాండ్ పనులను సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం దృష్ట్యా ప్రతి రైతు బావి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసిపట్టుకోవాలని సూచించారు. నిల్వ చేసిన నీటిని కూరగాయల సాగు, చేపల పెంపకానికి వినియోగించుకోవచ్చని తెలిపారు. ఫామ్ పాండ్ నిర్మించుకున్న రైతులకు మహిళా సంఘం సభ్యత్వం ఉంటే రెండు గేదెలు, బర్రెల షెడ్డు మంజూరుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఏ వినోద్, ఏడో వార్డు సభ్యుడు దేశపాక మధు, ఫీల్డ్ అసిస్టెంట్ ఉషారాణి పాల్గొన్నారు.



అమరవీరుల ఆశయాలు సాధిద్దాం

- అమరుడు శ్రీపాద శ్రీ శ్రీహరి ఆశయాలను బాధలు దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమ నిర్మాణ ఉద్యమంలో భాగస్వామి పి డి ఎస్ యు
- పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సంస్కరణ సభ

తిరుమలాయపాలెం (జనంసాక్షి) :



ఆనాటి నరాంతక వెంగళరావు ప్రభుత్వం లో వరంగల్ జిల్లా చిలకలగుట్ట అదే ప్రాంతంలో 1976 బూటకపు ఎన్కౌంటర్లో పాలకవర్గాల చేతిలో అమరుడైన విప్లవ యోధుడు శ్రీపాద శ్రీహరి వర్ధంతి సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా బృందం ఆధ్వర్యంలో ఘనంగా సంస్కరణ సభ కార్యక్రమం నిర్వహించారు స్థూపం వద్ద సాధిక అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిడిఎస్ సహాయ కార్యదర్శి వంగూరు వెంకటేశు స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కోపము నుంచి శ్రీపాద శ్రీహరి విగ్రహం వరకు విద్యార్థి నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి ఈ సందర్భంగా అమరుడు శ్రీపాద శ్రీహరికి విప్లవ జోహార్లు అంటూ నినాదాలు చేశారు అనంతరం పిడిఎస్యు కోశాధికారి మక్కా సురేష్ అధ్యక్షుడు జరిగిన సంస్కరణ సభలో రాష్ట్ర సహాయ కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ వంగూరి వెంకటేశ్వర్లు శ్రీపాద శ్రీహరి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ వంగూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీపాద శ్రీహరి అమరత్వం ప్రజా పోరాటాల చరిత్రలో చెరగని అధ్యయమని దోపిడీ పీడన అసమానతలకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలకు ఆయన జీవితం త్యాగం పూర్తినిస్తాయని అన్నారు పాలకవర్గాలు ఎన్ని నిర్బంధాలు అణిచివేత చర్యలకు పాల్పడిన ప్రజల హక్కుల కోసం సాగుతున్న పోరాటాలు ఆపలేవని పేర్కొన్నారు నేటికీ ప్రజల గుండెల్లో ఆయన జ్ఞాపకాన్ని సజీవంగా ఉంచుతుందని అన్నారు ములుగు నుంచి తెలంగాణ గడ్డ వరకు ఆయన త్యాగం ప్రజాపోరాటాల చరిత్రలో శిరస్మనీయం అని పేర్కొన్నారు నేటి సమాజంలో సాగుతున్న దోపిడీ పేదరికం నిరుద్యోగం విద్యారంగం వైరెటీ కరణ రైతులు కార్మికులు ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలకు వ్యతిరేకంగా విద్యార్థులు యువత ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు అమరవీరుల త్యాగాలు కేవలం సంస్కరణలకే పరిమితం చేయకుండా వారు ముందుకు తెచ్చిన ప్రజా సమస్యలపై నిరంతడి పోరాటమే వారికి నిజమైన నివ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ పిడిఎస్యు మండల రాజేంద్రప్రసాద్ గొర్రెపాటి రమేష్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి వెంకటేష్ అజయ్ రాము చందు శ్రీకాంత్ సాగర్ ఈశ్వర్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి ఎడిఇ కె.శ్రీకాంత్

రామన్నపేట, నవంబర్ 3 (జనంసాక్షి):



విద్యుత్ వినియోగదారులకు సమస్యలు లేకుండా మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ ఏడీఈ కె.శ్రీ కాంత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు వ్యవసాయ బావులవద్ద విద్యుత్ విని యోగ సామర్థ్యం పెంపు కోసం ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన పంపు సెట్లు,కెపాసిటర్లను వాడాలని సూచించారు. వినియోగదారులు విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఏఈలు యం. కోటేశ్వరరావు, జె.నరసింహ, ఏఏవో డి. మోతీరాం, సిబ్బంది యం నటరాజ్, కే.శ్రీనివాస్ రెడ్డి, కే . శ్రీనివాస్, కె.స్వాతి, ఎండి అస్లామ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్లంకిలో జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ

రామన్నపేట, నవంబర్ 3 (జనంసాక్షి):



రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో పాడి ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని జీవాలకు నట్టల నివారణ మందులు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ డీవార్మింగ్ కార్యక్రమం ద్వారా దూడలు ఎదుగుదల, ఆరోగ్యం మెరుగుపడుతుందని, కావున గ్రామంలోని పాడి రైతులందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డా. సుభాషిని, గోపాల మిత్ర మల్లేష్, రైతులు చలమల్ల పెంటా రెడ్డి, గట్టు బాల్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

జనజాతి గౌరవ దివస్ కార్యక్రమాల వివరాలు పోర్టల్‌లో నమోదు చేయాలి

భద్రాచలం నవంబర్ 03 (జనంసాక్షి)

జనజాతి గౌరవ దివస్?2026 సందర్భంగా నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల వివరాలను ఆదిప్రసరణ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసి, నవీకరించాలని ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ సాంకేతిక మేనేజర్ ఆమోల్ రాజ్ సూచించారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఆన్‌లైన్ అవగాహన, శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వివిధ రాష్ట్రాల అధికారులకు ఆదిప్రసరణ్ పోర్టల్ వినియోగ విధానంపై అవగాహన కల్పించారు. పోర్టల్‌లో ప్రవేశించడం, కార్యక్రమాల వివరాలు నమోదు చేయడం, ఫొటోలు, వీడియోలు, ఇతర సమాచారాన్ని అప్‌లోడ్ చేసే విధానాన్ని వివరించారు.ప్రతి కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని నిర్ణీత సమయంలోగా పోర్టల్‌లో నమోదు చేయాలని, వివరాలు సమగ్రంగా అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పాల్గొన్నారు. ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) కూడా హాజరై, జనజాతి గౌరవ దివస్ కార్యక్రమాల వివరాలను పోర్టల్‌లో సక్రమంగా నమోదు చేసేందుకు అవసరమైన సూచనలు తెలుసుకున్నారు.

గుండెపోటుతో సీపీఎం సీనియర్ నేత వేగినాటి వెంకట్రావు మృతి

పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు.. పలువురు నేతల ఘన నివాళి

తిరుమలాయపాలెం నవంబర్ 3 (జనంసాక్షి)



తిరుమలాయపాలెం మండలంలోని వెదుళ్ల చెరువు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు వేగినాటి వెంకట్రావు మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు తీవ్రగ్రాంతి వ్యక్తం చేశారు.వెంకట్రావు మృతదేహాన్ని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ షేక్ బషీరుద్దీన్ తదితర నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వేగినాటి వెంకట్రావు పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం సాగించారని కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆయన మరణం సీపీఎం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీపీఎం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలిగా మూడోసారి బడుగు అరుణ ఎన్నిక



చిట్యాల, నవంబర్ 03 (జనంసాక్షి):

చిట్యాల మండలం ఆరెగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బడుగు అరుణ టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కట్టంగూరులో జరిగిన జిల్లా మహాసభల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చిట్యాల మండలం నుంచి ఎం.జానకి, జి.సతీష్ జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారిని టీఎస్‌యూటీఎఫ్ చిట్యాల మండల శాఖ అధ్యక్షుడు ఏశమల్ల నాగయ్య, ప్రధాన కార్యదర్శి గడగోజు సతీష్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

మహిళల సాధికారత కోసం నిధులు తెస్తా

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 3 (జనంసాక్షి)

ఖమ్మం మహిళల సాధికారత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హామి ఇచ్చారు..పేదరికంలో ఉన్న, ఒంటరి మహిళలు స్వయం కృషి, ఆత్మగౌరవంతో జీవించేందుకు ఉచిత నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. మంగళవారం ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపాన 'ది గాడ్ థైరిస్సా మహిళా మండలి' ఆధ్వర్యంలో 'కే.సీ.పుల్లయ్య ఫౌండేషన్',' కెపిసి ప్రాజెక్టు లిమిటేడ్ కంపెనీ' సౌజన్యంతో ఏర్పాటు చేసిన 'నారీ నైపుణ్య శిక్షణా కేంద్రం' ప్రారంభోత్సవానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి జీ వి మాల్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ గుర్రం ఉమా మహేశ్వరరావుతో కలిసి శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, మహిళల పేదరికాన్ని పారదోలేందుకు, ఆర్థిక స్వావలంబనకు, ఆత్మ గౌరవంతో జీవించేందుకు కే.సీ. పుల్లయ్య ఫౌండేషన్, గాడ్ థెరిస్సా మహిళా మండలి, కెపిసి కన్స్ట్రక్షన్స్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. హైదరాబాద్, విజయవాడల లోని భారతరత్న డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ విగ్రహాలను నెలకొల్పడంలో కె సి పుల్లయ్య ఫౌండేషన్ ప్రధాన భూమిక పోషించిందన్నారు. రాజకీయాలకు అతీతంగా మానవీయ దృక్పథంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు మరిన్ని ముందుకు సాగాలని ఎంపీ రవిచంద్ర అభిలషించారు. తన గాయత్రి గ్రానైట్స్ కంపెనీ నుంచి, జీ మాల్ ఉమా మహేశ్వర రావు సహాయంతో మరికొందరు మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తామని ఈ సందర్భంగా ఆయన హామి ఇచ్చారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఈ కేంద్రం విస్తృతికి కృషి చేస్తానని రవిచంద్ర చెప్పారు. కొద్ది పెట్టుబడితో చిన్నగా మొదలుపెట్టి కోట్ల రూపాయల టర్నోవర్ కు చేరుకున్న వ్యాపారులను సూరత్, బెంగళూరు తదితర చోట్ల తాను చూశానన్నారు.క్రమశిక్షణతో కష్టపడి పని చేయడం, వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా జీవితంలో ఉన్నతంగా ఎదగొచ్చని, అటువంటి వారికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఎంపీ రవిచంద్ర వివరించారు.జి వి మాల్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఎం డి గుర్రం ఉమా మహేశ్వర్ రావు మాట్లాడ్తూ ఎవ్వరిమీద ఆధారపడకుండా స్వతహాగా స్వతంతంగా జీవించేందుకు ఈనాటి మహిళలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కెసి పుల్లయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెబుతూ ఈ సందర్భంగా ఫౌండేషన్ ను అభినందించారు. నారీ నైపుణ్య శిక్షణ కేంద్రంకు తనవంతుగా అన్ని విధాలుగా సహకరిస్తానని, వస్త్ర రంగంలో ఉన్న తాను అవసరం అయితే ఒక రోజు తాను కూడా మహిళలకు ప్రస్తుత ప్యాషన్, వస్తరంగం, డిజైన్లు తదితర అంశాలపై శిక్షణ ఇస్తానని హామి ఇచ్చారు.



రాష్ట్రస్థాయి పీఎం శ్రీ కబడ్డీ పోటీలకు వి ఎం బంజర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

○జిల్లా స్థాయిలో మూడవ స్థానం సాధించిన జడ్పీహెచ్ఎస్

○క్రీడల్లో దూసుకుపోతున్న జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

పెనుబల్లి నవంబర్ 3 (జనంసాక్షి)

రాష్ట్ర స్థాయి పీఎం శ్రీ కబడ్డీ పోటీలకు పెనుబల్లి మండలం వీఎంబంజర్ పి ఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ లో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారు.నవంబర్ రెండవ తారీకు ఖమ్మంలో జరిగిన పీఎం శ్రీ ఖమ్మం జిల్లా స్థాయి పాఠశాలల క్రీడలలో వి ఎం బంజర పాఠశాల బాలికల జట్టు తృతీయ స్థానం సాధించింది. ఇదే పాఠశాల నుండి కబడ్డీ క్రీడాకారిణి లు పెనుబల్లి గ్రామానికి చెందిన పరసా అహల్య, రామ చందర్రావు బంజర్ గ్రామానికి చెందిన పింగిలి హాసిని రాష్ట్రస్థాయి పి ఎం శ్రీ బాలికల జట్టుకు ఎంపికయ్యారు. అలాగే



బాలురు విభాగంలో చౌదారం గ్రామంలో నివాసముంటున్న చత్తీస్గడ్ నుండి వచ్చిన వలస ఆదివాసి విద్యార్థి ఎట్టి మోటు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగావీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సత్యనారాయణ, పిజికల్ డైరెక్టర్ బండి రాము అభినందించారు.



మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

ఏపీఎం విజయ, సర్పంచ్ అనిత

పినపాక నవంబర్ 03(జనం సాక్షి):

మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ఏపీఎం విజయ అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో పేదలకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. సీతారాంపురం గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సంఘాల లబ్ధిదారులకు సర్పంచ్ సనప అనిత చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం

భద్రాచలం నవంబరు 03 (జనంసాక్షి)

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి నిత్యకల్యాణం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ వైదిక బృందం వేదమంత్రాల నడుమ సంప్రదాయబద్ధంగా కల్యాణ వేడుకలను జరిపించింది. కల్యాణోత్సవంలో భాగంగా విశ్వక్సేన అర్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం తదితర ఘట్టాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు స్వామివారి కల్యాణాన్ని దర్శించి పూజల్లో పాల్గొన్నారు.

బేటి బచావో - నేటి పడావో కార్యక్రమం పై అవగాహన

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 3 (జనంసాక్షి)



విధుల్లో ఉన్న మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన భాద్యత మనందరిపైన ఉందని వైద్యధికారి ఐ దేవిశ్రీ అన్నారు. మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం యుపీహెచ్సీ వెంకటేశ్వరనగర్ లొ బేటీ భచావో భేటీ పడావో కార్యక్రమం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా మహిళల పట్ల సమాజం ప్రత్యేక శ్రద్ద పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలపైన జరుగున్న లైంగిక, మానసిక, వ్యక్తిగత దాడులని పూర్తిస్తాయిలో నిరోధించాలని లక్ష్యంగా పనిచేస్తున్నా మహిళాసాధికారత కేంద్రం సేవలను ఆమె కొనియాడారు. బాలికలను కాపాడటం, బాలికలను చదివించడం బేటీ భచావో భేటీ పడావో కార్యక్రమానికి ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ఈ కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. అనంతరం కార్యక్రమం లొ పాల్గొన్న ఖమ్మం మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ సమ్రిన్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిపుణులు వాసంతి, ప్రమిల మాట్లాడుతూ ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. మహిళా ఉద్యోగులు, మహిళల గౌరవానికి భంగం కలిగే పరిస్థితులు ఉత్పన్నామైనా 181 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మహిళల్లో అక్షరాశ్యత పెంచడం పురుషులతో సమానంగా పురోగతి సాధించేలా కృషిచేయడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని వివరించారు. అలాగే ప్రజల వద్దనుండి వచ్చిన ప్రతీ సమాచారం గొప్యంగా ఉంచడం జరుగుతుందని తమకార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం లొ హెచ్ ఈ ఓ వీరన్న, సూపర్ వైజర్ జడ్ ఎస్ జయపాల్, సిస్టర్లు శారదా, రహీంబి, ప్రసన్న, సంధ్య, ఆశకార్యాకర్తలు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ విజయం పట్ల హర్షం

కామేపల్లి, నవంబర్ 3(జనంసాక్షి):-

ఆంధ్ర ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లో తెలుగు దేశం పార్టీ సారధ్యంలోని కూటమి విజయం సాధించడం పట్ల తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, తెదేపా మండల అధ్యక్షుడు పుచ్చకాయల సత్యనారాయణ హర్షనీ వ్యక్తం చేశారు. జాస్తిపల్లిలో స్థానిక విలేకరులతో మంగళవారం మాట్లాడారు. రెండున్నర సంవత్సరాల కూటమి పాలన పట్ల ప్రజలు ఇచ్చిన రెపరెండం గా ఈ పలితాలు ఉన్నాయన్నారు. చంద్రబాబు పాలన స్వర్ణయుగంగా ప్రజలు భావించడం వల్లనే,ఈ తీర్పు వచ్చిందన్నారు. ఇదే విధముగా రాబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో తెలుగు దేశం పార్టీని ఆదరించే పరిస్థితి ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏవిధముగా తెలుగు దేశం ప్రభుత్వ పరిపాలన కొనసాగిందో, ఇప్పుడు పక్క రాష్ట్రంలో జరుగుతున్న పాలన చూసి నెమరు వేసుకుంటున్న తెలంగాణ ప్రజలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని గెలిపించేందుకు సమాయత్తం అయ్యే పరిస్థితి ఉందన్నారు. సమావేశంలో రాయల కోటేశ్వరరావు, నామ ఉపేందర్, పరిటాల నాగార్జున,చావ రఘు తదితరులుపాల్గొన్నారు.

కార్తీక మాసంలో భద్రాద్రి రామయ్యకు ప్రత్యేక పూజలు.

- నవంబరు 9 నుంచి 28 వరకు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు

భద్రాచలం నవంబరు 03 (జనంసాక్షి)

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఈ నెల 9 నుంచి 28వ తేదీ వరకు ప్రత్యేక పూజలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన కార్యక్రమాల షెడ్యూల్‌ను దేవస్థానం అధికారులు రూపొందించారు.

ఉత్సవాల్లో భాగంగా నవంబరు 13, 14, 16, 17, 20, 21 తేదీల్లో ప్రత్యేక పూజలు, ఆరాధనలు, ఉత్సవాలు జరగనున్నాయి. అలాగే 24, 25, 27, 28 తేదీల్లోనూ పలు విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కార్తీక మాసంలో స్వామివారిని దర్శించుకునే భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొనేలా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి పూజల్లో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని దేవస్థానం అధికారులు కోరారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో

దమ్మపేట హైస్కూల్‌కు ద్వితీయ స్థానం

దమ్మపేట నవంబర్ 03 (జనంసాక్షి):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి బాలుర కబడ్డీ పోటీల్లో దమ్మపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఇటీవల కొత్తగూడెం లో నిర్వహించిన జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీల్లో దమ్మపేట హైస్కూల్ జట్టు హోరాహోరీగా తలపడింది.తొలి రౌండ్ల నుంచి వరుస విజయాలతో దూసుకుపోయిన దమ్మపేట జట్టు,ఫైనల్ మ్యాచ్‌లో సైతం చివరి నిమిషం వరకు గట్టి పోటీ ఇచ్చి రన్నరప్‌గా నిలిచింది.క్రీడాకారులు ప్రదర్శించిన నైపుణ్యం, వ్యూహాత్మక ఆట తీరు అక్కడి క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి.జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి,పాఠశాల కీర్తిని దశదిశలా చాటిన క్రీడాకారులను,వారికి ప్రత్యేక శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులును, ఉపాధ్యాయ బృందం,గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యానికి ఈ విజయం ఒక నిదర్శనమని,రాబోయే రోజుల్లో వీరు రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు.

విద్యార్థి లోకానికి శ్రీపాద శ్రీహరి అమరత్వం ఆదర్శప్రాయం

○పి.డి.ఎస్.యు జిల్లా నేతలు తిప్పారపు లక్ష్మణ్, తిమ్మిడి రఘుబాబు

○రాజారంలో ఘనంగా అమరులకు నివాళులు



కూసుమంచి, (జనంసాక్షి):
అంతరాలు లేని సమ సమాజ నిర్మాణం కోసం, విద్యార్థుల హక్కుల సాధన కోసం ప్రాణాలర్పించిన పి.డి.ఎస్.యు మాజీ రాష్ట్ర నేత శ్రీపాద శ్రీహరి నేటి విద్యార్థి తరానికి ఆదర్శప్రాయుడని పి.డి.ఎస్.యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పారపు లక్ష్మణ్, జిల్లా యాక్టింగ్ కార్యదర్శి తిమ్మిడి రఘుబాబు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాజారం గ్రామంలో జిల్లా నాయకుడు స్టాలిన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీపాద శ్రీహరి, సిపిఐ (ఎంఎల్) మాజీ రాష్ట్ర కార్యదర్శి పోట్ల రామనరసయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో అప్పటి వెంగళరావు ప్రభుత్వం 1975 నవంబర్ 3న ప్రజా నాయకుడు రామనరసయ్యను, విద్యార్థి ఉద్యమ నేత శ్రీపాద శ్రీహరిని బంధించి వరంగల్ జిల్లా చిలకలగుట్ట అడవుల్లో బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపిందని గుర్తుచేశారు. ఐదు దశాబ్దాల కాలంలో పాలకులు మారినా ప్రజల బతుకులు మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ విధానాల వల్ల పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, పేదలకు వైద్యం దూరమయ్యాయని మండిపడ్డారు. నిరుద్యోగం విలయతాండవం చేస్తోందని, ప్రశ్నించే గొంతులు లేకపోతే పేపర్ లీకేజీలు, అవినీతి, అక్రమాలు మరింత పెరుగుతాయని హెచ్చరించారు. నేటితరం విద్యార్థి యువకులు 'జెన్‌జీ' తరహా ఐక్య పోరాటాలకు సన్నద్ధమై పాలకుల మెడలు వంచి సమస్యలను పరిష్కరించుకోవాలని, అమరుల స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు కార్తీక్ రెడ్డి, సుశాంత్, గణేష్, సిద్దు, బాలు, చరణ్, ప్రవీణ్, అభిలాష్, సుమన్‌లతో పాటు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి నోచుకోని మధిర ఎక్సైజ్ భవనం

డిప్యూటీ సీఎం నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖకు నేటికీ సొంత భవనం కరువు



మధిర, నవంబర్ 3 (జనంసాక్షి):
తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజక వర్గంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఎక్సైజ్ శాఖకు సొంత భవనం నిర్మించి 15 ఏళ్లు పూర్తయినా ఇప్పటి వరకు అందుబాటులోకి రాలేదు.మధిర పట్టణంలో ఎక్సైజ్ శాఖకు సొంత భవనాన్ని 2010లోనే పూర్తి చేశారు. నిర్మాణం అంతా పూర్తయినా, ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ భవనం ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో భవనం నిరుపయోగంగా పాడుబడుతోంది. మరోవైపు మధిర ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది నేటికీ అద్దె భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు. సొంత భవనం పక్కన ఉండి కూడా అద్దె భవనంలో పనిచేయడం, ప్రతి నెలా ప్రభుత్వం అద్దె చెల్లించాల్సి రావడం విమర్శలకు తావిస్తోంది. ఒకవైపు భవనం పూర్తయి ఉండి శిథిలావస్థకు చేరుకుంటుంటే, మరోవైపు అద్దె భవనంలో ఇరుకు గదుల్లో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. డిప్యూటీ సీఎం నియోజక వర్గం లోనే ఈ పరిస్థితి ఉండటంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తయిన ఎక్సైజ్ భవనాన్ని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని, మరమ్మతులు చేసి ప్రారంభించాలని ప్రజలు, ఎక్సైజ్ సిబ్బంది కోరుకుంటున్నారు.



ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసావాలు జరగాలి

లక్ష్య సాధనకు సిబ్బంది కృషిచేయాలి

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 3 (జనంసాక్షి)
తల్లీబిడ్డల సంరక్షణ, ప్రభుత్వ ఆసువత్రుల్లోనే నూరుశాతం ప్రసావాలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ ఐ దేవిశ్రీ కోరారు.మంగళవారం యూ పి హెచ్ సి వెంకటేశ్వరానగర్ లొ జరిగిన ఆశదే మీటింగ్ లొ పాల్గొని అప్పుడే పుట్టినబిడ్డ సంరక్షణ అవశ్యకత అనే అంశంపైన చర్చించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వైద్యధికారి ఐ దేవిశ్రీ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఏ ఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు నిర్ధాశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషిచేయాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నూరుశాతం ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనితోపాటు అప్పుడే పుట్టినబిడ్డను సంరక్షించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. డెలివరికి సిద్ధం సీద్ధంచెయాడంతోపాటు ప్రసావానంతరం తల్లీబిడ్డల సంరక్షణను భాద్యతగా తీసుకువాలని సూచించారు. అవసరంఐన వ్యాక్సిన్ వేయించడంటిపాటు పూర్తి సంరక్షణ భాద్యత వహించాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు. హెచ్ ఈ ఓ వీరన్న, సూపర్ వైజర్ జడ్ ఎస్ జయపాల్ ఏ ఎన్ ఎం లు శారద,రహీంబి, ప్రసన్న, సంధ్య ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు...

పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్

ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 3 (జనంసాక్షి)
ఈ రోజు ఖమ్మం సుడా కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం మరియు సుడా ఇంజనీరింగ్ అధికారులతో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని వివిధ డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల పురోగతిని డివిజన్ల వారీగా సమీక్షించారు. పెండింగ్ పనులను ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి పని నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.అలాగే కాంట్రాక్టర్లు, తమకు కేటాయించిన పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు నిత్యం ఉపయోగపడే అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా సందర్శించి, పనుల పురోగతిని పరిశీలిస్తానని చైర్మన్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, డీఈలు ధరణి, శ్రీనివాస్, మురళి, నరేందర్, ఏఈలు నరేంద్ర, తేజ, యాకూబ్, యాకూబ్ వలి, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





గురువాయురప్పన్ కల్చరల్ ఫెస్టివల్‌లో

సత్తా చాటిన స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ విద్యార్థిని దేశ్న

ఖమ్మం (జనంసాక్షి) :
కేరళలో నిర్వహించిన ప్రతిష్టాత్మక గురువాయరప్పన్ కల్చరల్ ఫెస్టివల్–2026లో స్థానిక శ్రీనగర్‌కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థిని ఆర్. దేశ్న అద్భుత ప్రతిభ కనబరిచి ఘన సత్కారాన్ని అందుకుంది. మెల్పతూర్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో భరతనాట్యం జూనియర్స్ వ్యక్తిగత విభాగంలో దేశ్న (తండ్రి: లలిత్ కుమార్) తన మైమరిపించే నృత్య ప్రదర్శనతో వీక్షకులను, న్యాయనిర్ణేతలను విశేషంగా అలరించింది. దేశ్న అసాధారణ ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు ఆమెకు మెడల్, ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో స్కూల్ డైరెక్టర్లు కొండా శ్రీధర్ రావు, కృష్ణవేణి మాట్లాడుతూ? విద్యార్థులకు చదువుతో పాటు లలిత కళల్లోనూ నిష్ణాతులైన గురువులచే ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తూ వారి సమగ్ర వికాసానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఆరవ తరగతి చదువుతున్న ఆర్. దేశ్న ఇంత చిన్న వయసులోనే ఇతర రాష్ట్రాల్లో ప్రతిభను చాటి పాఠశాలకు, నగరానికి మంచి పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. సురేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని దేశ్నను అభినందించారు.

క్షయ వ్యాధి నివారణలో ఆశా కార్యకర్తలదే కీలక పాత్ర

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్

- గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి అనుమానితులను గుర్తించాలి..

- బాధితులకు సకాలంలో పరీక్షలు, పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలి..

పినపాక, నవంబర్ 03(జనం సాక్షి):
క్షయ వ్యాధి నిర్మూలనకు ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ సూచించారు. మంగళవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి సరైన సమయంలో పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందేలా కృషి చేయాలని సూచించారు. క్షయ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే అవకాశం ఉన్నందున ఆశా కార్యకర్తలు గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలన్నారు. వారిని సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి కఫ పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించేలా చూడాలని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు అందేలా పర్యవేక్షించాలన్నారు. సాధారణ ప్రసవాల సమయంలో నవజాత శిశువులకు అందించాల్సిన వైద్య సేవలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆశా కార్యకర్తలకు వివరించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు సంపూర్ణ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల వైద్య సేవలు అందించే కేంద్రం కావడంతో వైద్యాధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి మోహన్, సామాజిక ఆరోగ్య అధికారి సత్యావతి, నేత్ర వైద్య అధికారి జి. సంజీవరావు, ప్రజారోగ్య నర్సు దేవమ్మ, సహాయక నర్సులు, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేసి పోలీసు ఉద్యోగాలు సాధించాలి

పోలీస్ శిక్షణార్థులకు ఐటీడీఏ పీవో బి.రాహుల్ సూచన

భద్రాచలం నవంబర్ 03 (జనంసాక్షి)

గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఐటీడీఏ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత పోలీసు శిక్షణను సద్వినియోగం చేసుకొని పోలీసు ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సూచించారు. క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేయడంతో పాటు పోటీ పరీక్షలకు కూడా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఐటీడీఏ ప్రాంగణంలోని పీఎంఆర్సీ భవనంలో నిర్వహిస్తున్న పోలీసు శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిక్షణార్థులకు అధ్యాపకులు బోధిస్తున్న చరిత్ర పాఠాలను, వారు అందిస్తున్న సూచనలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, శిక్షణలో బోధించే అంశాలను శ్రద్ధగా వింటూ ముఖ్యమైన విషయాలను నోట్సు రూపంలో రాసుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సరిహద్దు గాంధీగా పేరొందిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, సరోజినీ నాయుడు వంటి ప్రముఖుల చరిత్రను పాయింట్ల వారీగా గుర్తుంచుకోవాలన్నారు. ప్రతిరోజూ నేర్చుకున్న పాఠాలను రాత్రిపూట మరోసారి మననం చేసుకోవడం ద్వారా జ్ఞాపకశక్తి పెరుగుతుందని, పరీక్షల సమయంలో భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించవచ్చని తెలిపారు. పోలీసు శిక్షణతో పాటు పోటీ పరీక్షలకు సంబంధించిన అంశాలపై అధ్యాపకులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ తీసుకొని అందరూ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. పోలీసు ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఈటీసీ



ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, ఏసీఎంవో రమేష్, కేర్‌టేకర్ సర్వేశ్వర్ దొర, వార్డెన్ మోహన్, పీడీలు వసంతం, పార్వతి, శిక్షణార్థులు పాల్గొన్నారు.

దమ్మపేటలో వివాహిత అదృశ్యం కేసు నమోదు

దమ్మపేట నవంబర్ 3 (జనంసాక్షి):



మండల పరిధిలోని దమ్మపేట గ్రామానికి చెందిన కుప్పాల రామాంజలి భర్త రాజు,నివాసం, దేవులపల్లి అనే వివాహిత సోమవారం రాత్రి నుండి కనబడకుండా వెళ్లినట్లు దమ్మపేట పోలీసులు తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం.దమ్మపేట గ్రామానికి చెందిన పండెటి వెంకయ్య తన కూతురు కుప్పాల రామాంజలి నిన్న రాత్రి నుంచి కనిపించడం లేదని మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.బాధితుడి ఫిర్యాదు మేరకు దమ్మపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.ఈమెకు సంబంధించిన ఎలాంటి సమాచారం లభించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో జ్ఞాన సరస్వతి విగ్రహావిష్కరణ

- విద్యార్థులు విద్యలో రాణించి సమాజ సేవకు ముందుకు రావాలి..
- విశిష్ట అతిథులుగా శ్రీనివాసరావు, చారుగుళ్ల శ్రీనివాస్..

భద్రాచలం నవంబర్ 03 (జనంసాక్షి)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడం అభినందనీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సౌభాగ్య సేవా సంకల్ప కేజీసీఎఫ్ సిద్ధ వెంకట సూర్య ప్రకాశరావు అన్నారు. వాసవి క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సద్భావన పర్యటనలో భాగంగా పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. క్లబ్ అధ్యక్షుడు వనామ కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిద్ధ వెంకట సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో జ్ఞాన సరస్వతి దేవి విగ్రహావిష్కరణ చేయడం శుభసూచకమన్నారు. విద్యార్థులు నిత్యం అమ్మవారి ఆశీస్సులు పొందుతూ చదువులో రాణించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు జ్యామెట్రీ సామగ్రి, పెన్నులు,



బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో సేవలందిస్తున్న ఆయాలకు చీరలు అందజేశారు. స్థానిక ఆంజనేయస్వామి పార్కులో సందర్శకుల సౌకర్యార్థం రెండు సిమెంట్ బల్లలను వితరణగా అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ ప్రధాన కార్యదర్శి (అడ్మినిస్ట్రేషన్) రుద్ర వినోద్ కుమార్, క్యాబినెట్ ప్రధాన కార్యదర్శి రేపాక ధనుంజయ రాజ మనోహర్, జిల్లా క్యాబినెట్ కోశాధికారి ఉడతా నగేష్ కుమార్, క్లబ్ ప్రధాన కార్యదర్శి పెనుగొండ సంతోష్, కోశాధికారి నాలా సాయిచంద్, రీజియన్ చైర్‌పర్సన్ బండారు కృష్ణయ్య, జోన్ చైర్మన్ బచ్చు సాగర్, క్లబ్ సీనియర్ సభ్యులు గుడుమాసు వెంకట సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కారం పాపయ్య, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మెకు సై అంటున్న ఆశా వర్కర్లు!



అన్నపురెడ్డిపల్లి నవంబర్ 3 (జనంసాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నారు. డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ముంతాజ్ బేగం వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ వాణికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ముంతాజ్ బేగం మాట్లాడుతూ ఆశా వర్కర్లు ఉదయం నుంచి రాత్రి వరకు క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు ఆన్‌లైన్ పనులు, టార్గెట్లు, వివిధ రకాల విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంతటి

డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధం

రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలని డిమాండ్

పని భారం ఉన్నప్పటికీ ప్రస్తుతం కేవలం రూ.9,900 మాత్రమే పారితోషికంగా అందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనం నిర్ణయించి, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పొందిన ఆశా వర్కర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, రెండో పీఆర్సీని అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన రెండు డీఏలను ఆశా వర్కర్లకు కూడా వర్తింపజేయాలని కోరారు. తమ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం స్పందించకపోతే డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు కాక విజయ, నాగమణి, రమాదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- ఐదు లక్షల మంది పట్టభద్రులు ఓటు నమోదు చేసుకున్నారు
- కాంగ్రెస్ పాలనలో విద్య, ఉపాధి రంగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి
- కేసీఆర్ పాలనలో విద్య, ఐటీ రంగాలకు పెద్దపీట వేశాం: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి

వైరా జనంసాక్షి :

నవంబర్ 3న ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటుతో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. మంగళవారం వైరాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు ఐదు లక్షల మంది పట్టబద్దరు లోటు నమోదు చేసుకున్నారు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా జాబ్ క్యాలెండర్ అమలు కాలేదని, మెగా డీఎస్సీ హామీ మాటలకే పరిమితమైందని విమర్శించారు. తెలంగాణకు రావాల్సిన గూగుల్ ఏఐ క్యాంపస్ పక్క రాష్ట్రానికి తరలిపోయిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో కేటీఆర్ ఐటీ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఐటీ రంగానికి పెద్దపీట వేసి అనేక కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుత పాలనలో ఐటీ ఉద్యోగుల తొలగింపులు, పరిశ్రమల తరలింపు వంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన డీఏలు, పీఆర్సీలు అమలులో జాప్యం జరుగుతోందని విమర్శించారు. సర్వర్ సమస్యల కారణంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల అధికారులను కలిసి కోరినట్లు తెలిపారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి పాఠశాలలను ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు అనారోగ్యానికి గురవడం, ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు, భవనాల పెచ్చులు ఊడిపడటం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఏటా పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శిస్తూ, కేసీఆర్ పదేళ్ల పాలనలో పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.పట్టభద్రుల ఓటరు నమోదు గడువు మరో రెండు రోజులు మాత్రమే ఉన్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ వెంటనే తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు



హక్కు ఎంతో విలువైనదని, విద్యావంతులు ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, లకావత్ గిరిబాబు, కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ దొంతేబోయిన వెంకటేశ్వర్లు, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, మద్దెల రవి, బాణోత్ రామ్మూర్తి ,వాసిరెడ్డి రవి, మిట్టపల్లి కిరణ్ కుమార్, ఏదునూరి శ్రీను, సింగవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అభిమానుల ప్రేమాభిమానాలే కొండంత బలం

బిగ్ బాస్ కంటెస్టెంట్ ఝాన్సీకి ఘన స్వాగతం పలికిన అభిమానులు

సూర్యాపేట (జనంసాక్షి):
బిగ్‌బాస్ ప్రోగ్రాంలో కంటెస్టెంట్‌గా ఎనిమిది వారాల పాటు కొనసాగి ఎలిమినేట్ అయిన ఝాన్సీ సూర్యాపేటకు చేరుకోగా పట్టణ ప్రజలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సింగర్ ఝాన్సీ మాట్లాడుతూ బిగ్‌బాస్ అగ్నిపరీక్షలో లక్షలాది మందిలో తనను ఎంపిక చేశారంటే అది అభిమానులు తనపై చూపిన ఆదరాభిమానాలేనని అన్నారు. ఎనిమిది వారాల పాటు తనకు మద్దతుగా నిలిచి, ఆదరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బిగ్‌బాస్ నుంచి ఎలిమినేట్ అయినప్పటికీ జీవితంలో మాత్రం తాను ఓడిపోలేదని, అభిమానుల ప్రేమాభిమానాలే తనకు కొండంత బలమని పేర్కొన్నారు. సూర్యాపేటలో భాను, శ్రీకాంత్ అందించిన మద్దతు, సహకారం ఎంతో



ప్రత్యేకమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన ప్రయాణంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తరుణ్, రమేష్, సైదులు, హేమలత, అభిమానులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి జూడో పోటీలను ప్రారంభించిన అదనపు కలెక్టర్ జగన్నాథం

బీబీనగర్ (జనంసాక్షి)
బీబీనగర్ మండల కేంద్రంలోని పి ఆర్ జి గార్డెన్ లో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా జూడో అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూడో ఛాంపియన్ షిప్ (గర్ల్స్ మరియు బాయ్స్) పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ జగన్నాథం ప్రారంభించి మాట్లాడుతూ మానసికంగా, శారీరకంగా దృఢత్వం, మనోధైర్యం కోసం ఈ పోటీలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, ముఖ్యంగా బాలికలకు ఆత్మరక్షణకు జూడో, కరాటేలు దోహదపడతాయని అన్నారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి, అంచలంచలుగా ఎదుగుతూ ఉన్నత స్థానానికి చేరుకొని, మిగతా విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పొట్లపల్లి శ్యామ్ గౌడ్, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, రాయరావుపేట గ్రామ సర్పంచ్ బోర్ర రమేష్, జంపల్లి సర్పంచ్ నాగరాజు, వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం, పిఏసిఎస్ డైరెక్టర్స్ గండు బసవయ్య, ఉప్పలంచి శ్రీకాంత్, గ్రంధాలయ మండల చైర్మన్ పంజాల సదానంద గౌడ్, కరాటే గ్రాండ్ మాస్టర్ పీ బాలరాజు, తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు షేక్ ఫర్వేజ్, జూడో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేవులపల్లి బ్రహ్మం, ఉపాధ్యక్షులు ఆకుల సాయికుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్కే సోహెల్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొలను నిఖిల్ రెడ్డి, జూడో కోచ్లు, జూడో నిర్వహణ కమిటీ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి

ముందస్తు చర్యలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

అధికారులకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచన

మిర్యాలగూడ (జనంసాక్షి):
ఎల్‌నినో ప్రభావం పై అప్రమత్తం గా ఉండాలని, రాబోయే రోజుల్లో తలెత్తే వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం నాడు మిర్యాలగూడ, అడవిదేవులపల్లి మండలాల్లో నిర్వహించిన మండల ప్రజాపరిషత్ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎల్‌నినో ప్రభావం, నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. వ్యవసాయ రంగంపై ప్రభావం తగ్గించేందుకు రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని, సాగు, తాగునీటి లభ్యత, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పశుసంవర్ధక, వైద్య ఆరోగ్యశాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు.





ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కోవడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు సమిష్టిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

-ఎస్ఈ పి.యాదగిరి

సూర్యాపేట (జనంసాక్షి):
విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపేందుకు విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించామని ఎస్ఈ పి.యాదగిరి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొని వినియోగదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ దృష్టికి వచ్చిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసుకుని నేరుగా ఫిర్యాదుదారునికి సమాధానం తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుత ఎల్ నినో ప్రభావం దృష్ట్యా విద్యుత్ ఎంతో విలువైందని, ప్రతి ఒక్కరు విద్యుత్ ను పొదుపు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రభుత్వ సహకారంతో నాణ్యమైన విద్యుత్ ను వినియోగదారులకు అందించేందుకు నిరంతరం అందుబాటులో ఉండి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పలువురు వినియోగదారులు కొత్తగా ట్రాన్స్ ఫార్మర్లు, కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని, గృహాల్లో సమస్య ఉందని ఫిర్యాదులు అందజేశారని, సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఈ ఎన్.వెంకటకృష్ణయ్య, ఏడిఈ శ్రీనివాస్,రాములు నాయక్, ఎస్ఏఓ సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.



నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయం

నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి

లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన వందలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఎస్కేఎస్ఎస్ సంస్థ మెగా జాబ్ మేళా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో అంతర్జాతీయ స్థాయి కంపెనీలైన ఫాక్స్‌కాన్, ఓరియంట్ ఎలక్ట్రిక్, ప్రీమియర్ ఎనర్జీస్ తదితర సంస్థలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించాయి.
ఈ సందర్భంగా ఎస్కేఎస్ఎస్ ప్రతినిధులను డీఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. ఉపేందర్, టూ టౌన్ ఎస్ఐ సైదాబాబు,



అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, ఫాక్స్‌కాన్ హెచ్ఆర్ మేనేజర్ శ్రీనివాస్, మేనేజర్ మూర్తి, ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పొట్టిపాక నాగరాజు, తరాల నరేష్, తోగిటి అనుదీప్, నల్ల మధు, కట్ట హరిబాబు, నాంపల్లి మధు, తోనుకునూరి సన్నీ, కొవూరు అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠాపై

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెద్దవూర ఎస్ఐ



రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా సంచారంపై పెద్దవూర మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దవూర ఎస్సై గోపాల్ రావు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, అపరిచితుల కదలికలపై నిఘా ఉంచాలని, ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేయాలన్నారు. ప్రతి గ్రామం, కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

జనంసాక్షి

నిలిచిపోయిన పానుగోడు చెరువు లిఫ్ట్ పనులు

పైపులైన్ అమర్చారు పంపు హౌస్ ను స్లాబ్ కె పరిమితం చేశారు

కనగల్లు (జనంసాక్షి):

మండలంలోని పోనుగోడు చెరువును ఏఎంఆర్పీ కాలువ నుండి లిఫ్ట్ ద్వారా నింపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. నీటిపారుదల మరియు ఎత్తిపోతల పథకము ద్వారాసుమారు రూ. 6 కోట్ల 80 లక్షల నిధులతో ప్రారంభించిన ఈ పథకంలో పైప్ లైన్ పనులు పూర్తయ్యాయి. కానీ అత్యంత కీలకమైన పంప్ హౌస్ నిర్మాణం మాత్రం స్లాబ్ వరకే పరిమితమై గోడ నిర్మాణం ఆగిపోయింది . మోటార్లు బిగించడం, విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో లిఫ్ట్ పథకం నిరుపయోగంగా మారింది.

లిఫ్ట్ పనులు పూర్తి చేస్తే ఎన్నో లాభాలు:

లిఫ్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేసి చెరువును నింపితే గ్రామానికి ఎంతో మేలు జరుగుతుందని గ్రామస్తులు అంటున్నారు.చెరువు నిండితే భూగర్భ జలాలు గణనీయంగా పెరగడంతో పాటు వ్యవసాయ బోర్లు, బావుల్లో నీటి ఊటలు సమృద్ధిగా ఏర్పడి రెండు పంటలు పండే అవకాశం ఉంటుంది.గ్రామంలో తీవ్రంగా ఉన్న మంచినీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించబడిపశువులకు, పక్షులకు తాగునీరు అందుబాటులో ఉంటుంది.

కోట్ల రూపాయలు ఖర్చు చేసి పైప్ లైన్ వేసి, పనులు ఆపేయడం వల్ల ప్రభుత్వ ధనం వృధా అవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలి

రాష్ట్ర రోడ్లు ,భవనములు ఁ సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొనిఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిఫ్ట్ పనులు పూర్తిచేసి గ్రామ రైతాంగాన్ని ఆదుకోవడంతోపాటు, వలసలను నివారించడానికి ఎంతో దోహద పడుతున్నందున,ఆగిపోయిన పనులను వేగవంతం చేసి , పోనుగోడు చెరువుకు నీళ్లు తరలించాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

ఎల్ ని నో ప్రభావంతో గ్రామంలో నీటి ఎద్దడి

ఎల్ నీ నో ప్రభావంతో వర్షాలు సకాలంలో పడక తీవ్ర కరువు ఏర్పడి గ్రామానికి సరఫరా చేసే బోర్లలో భూగర్భ జలాలు తగ్గి గ్రామంలో రక్షిత నీటి ఎద్దడి ఏర్పడింది. కంటి తుడుపు చర్యగా కిలోమీటర్ దూరం నుంచి మోటార్ ద్వారా వస్తున్న నీటిని బావిలోకి పంపి అందులో నుంచి గ్రామంలో కొన్ని వార్డులలో నీరు సరఫరా చేయడం, గతంలో



వేసిన చేతిపంపులలో కొద్దిపాటి నీటితో సింగిల్ ఇంచు మోటార్లను బిగించి వంతుల వారిగా నీటిని సరఫరా చేయడం జరుగుతుంది. లిఫ్ట్ పనులు సకాలంలో పూర్తి అయినట్లయితే చెరువు నిండి భూగర్భ జలాలు పెరిగి గ్రామంలోనీటి ఎద్దడి ఏర్పడకుండా ఉంటుంది.

మూడు రోజుల్లో పట్టభద్రుల ఓటరు నమోదు పూర్తి చేయాలి

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ(జనంసాక్షి):



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను రాబోయే మూడు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు సమష్టిగా కృషి చేయాలని కోరారు. మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత వీడియో కాల్ ద్వారా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అతి నెల 6న డబల్ బెడ్రూమ్ ఇండ్ల పంపిణికి 4 గురు మంత్రులు మండల పరిధి లోని శ్రీనివాస నగర్ దగ్గర రైల్వే స్టేషన్ వెనుక భాగంలో నిర్మించిన డబల్ బెడ్రూమ్ ఇండ్ల పంపిణికి, దామరచర్ల మండల కేంద్రం లో నిర్మించనున్న డబల్ బెడ్రూమ్ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమాల కి రాష్ట్ర మంత్రులు అద్లూరి లక్ష్మణ్, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు వెల్లడించారు. రాబోయే రెండేళ్లలో నియోజకవర్గ రూపురేఖలు మార్చేలా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,గ్రామ మరియు మున్సిపల్ వార్డ్ ఇంచార్జ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.



చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ

గుర్రంపోడు: నవంబర్ 03 (జనంసాక్షి)

గుర్రంపోడు మండల పరిషత్ సమావేశ మందిరంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి విజ్ఞాన సంబరాలు?2026 గోడపత్రికను సోమవారం ఆవిష్కరించారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ కార్యదర్శి వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన అధికారి శేఖర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేష్, తహసీల్దార్ కరుణశ్రీ, సర్పంచ్ జాల యాదయ్య తదితరులు గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు చెకుముకి విజ్ఞాన సంబరాలు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో విజ్ఞానంపై ఆసక్తిని పెంచడంతో పాటు మూఢనమ్మకాలను తొలగించి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భూసార పెంపుపై రైతులకు అవగాహన

వ్యవసాయ అధికారి ధరావత్ సైదా నాయక్

నూతనకల్ నవంబర్ 3 (జనంసాక్షి)



నూతనకల్ మండలంలో ఖేత్ బచావో సాగుభూమి సంరక్షణ కార్యక్రమన్ని నిర్వహించారు.

మంగళవారం నూతనకల్ మండలం లోని దిరిసనపల్లి రైతు వేదికలో ఖేత్ బచావో ? సాగుభూమి సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ అక్షిత్ సాయి రైతులకు సాగుభూమి సంరక్షణ, నేల ఆరోగ్యం, భూసార పరిరక్షణ, పంటల సాగులో పాటించాల్సిన ఆధునిక పద్ధతులు మరియు పంట మార్పిడి ప్రాముఖ్యత గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్ మాట్లాడుతూ, రైతులు భూసారాన్ని కాపాడుకుంటూ, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, పర్యావరణహితమైన స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఎంపికలో అర్హులైన పేదలకు అన్యాయం జరిగితే సహించేది లేదు

మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ (జనంసాక్షి):

డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పేదలకు అన్యాయం జరిగితే సాహించేది లేదని ఎంపిక పై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు డిమాండ్ చేశారు. ఈ నెల 6న మిర్యాలగూడ పట్టణంలో ఇళ్ల పంపిణీకి రాష్ట్ర మంత్రులు రానున్నందున అధికారులు ఏర్పాట్లు చేస్తున్న నేపథ్యంలో ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటించాలని కోరారు.మంగళవారం పట్టణంలోని రెడ్డి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇళ్లను నిజమైన అర్హులకే కేటాయించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వస్తున్నాయని, అర్హులైన పేదలను పక్కనపెట్టి అనర్హులకు ఇళ్లు కేటాయిస్తున్నారనే ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు. లబ్ధిదారుల జాబితాను బహిరంగంగా ప్రకటించి, ఎంపికకు అనుసరించిన నిబంధనలు, అర్హత ప్రమాణాలను ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సొంత ఇళ్లు ఉన్నవారు, నిబంధనల ప్రకారం అనర్హులైనవారు జాబితాలో ఉంటే చర్యలు తీసుకోవాలన్నారు.ఈ మేరకు మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించినట్లు వారు తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అర్హత ప్రాతిపదికన ఇళ్లను కేటాయించాలని, పేదలకు అన్యాయం జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు పేదల హక్కు అని, అర్హులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాడుతుందని పేర్కొన్నారు.

సమావేశంలో ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ ఇలియాస్ ఖాన్, ఎండీ మగ్దుం పాషా, బంటు శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, సందేశి అంజన్‌రాజు, ఎండీ మాజీద్, తిరుమలగిరి వజ్రం, దైద సత్యం, గంగుల భిక్షం యాదవ్, జన్నపాల కిరణ్, దీపిక విజయ్, అరుణ్, ఎండీ అలీం, రుక్సాన, బంటు దుర్గయ్య, పందిరి వేణు, వల్లపట్ల వినోద్, ఖలీల్, ఎక్క మనిదీప్, బిక్కన్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రైతు బహిరంగ సభకు

రైతులంతా తరలిరావాలి

రామన్నపేట, నవంబర్ 3 (జనంసాక్షి):

నల్లగొండలో ఈనెల 15వ తేదీన నిర్వహించే అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల సందర్భంగా జరిగే రైతు బహిరంగ సభకు గ్రామీణ ప్రాంతాల రైతులంతా అధిక సంఖ్యలో తరలిరావాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, రామన్నపేట మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం పిలుపునిచ్చారు.అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఇస్కిళ్ల, దుబ్బాక గ్రామాల్లో రైతులతో కలిసి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, రైతుల హక్కుల సాధన కోసం జరిగే ఉద్యమాల్లో రైతులు భాగస్వాములు కావాలని కోరారు. వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రైతులంతా ఐక్యంగా తమ గొంతుక వినిపించాలని అన్నారు. బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి గన్నేబోయిన విజయభాస్కర్,దుబ్బాక గ్రామ సర్పంచ్ గట్టు నర్సింహా, మండల కమిటి సభ్యులు మేడి గణేష్ రైతు సంఘం నాయకులు మేడబోయిన శ్రీనివాస్,వల్లమళ్ళ నర్సింహా, గుడిసె లింగస్వామి, గుండాల బిక్షం, పుట్టల ఉదయ్ కుమార్, గాదె పరమేష్,గుండాల నరేష్, కొమ్ము నరేష్ తదితరులు పాల్గొన్నారు.

